teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన మహిళా క్రికెట్ జట్టు

జట్టును అభినందించిన రాష్ట్రపతి



05

ములుగు | సంపుటి : 04 | సంచిక : 135 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 7 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

# వందేమాతరం @150



## తెలంగాణలో సామూహిక వందేమాతరం గీతాలాపన

### గీతాలాపన తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

### విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు పాల్గొనాలని సూచన

“ భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దేశభక్తి మరియు జాతీయ సమైక్యతను పెంపొందించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం (నేడు) ఉదయం 10:00 గంటలకు వందేమాతరం గీతాన్ని తప్పనిసరిగా ఆలపించాలని ఆదేశించింది.






## చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సుప్రీంకోర్టు కమిటీ సమీక్ష

- ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్న కమిటీ
- ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలి
- ఇన్సూరెన్స్, పర్మిట్, ఫిట్‌నెస్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి
- అధికారులకు కీలక ఆదేశాలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): చేవెళ్ల వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై సుప్రీంకోర్టు రోడ్డు భద్రత కమిటీ గురువారం సమీక్ష

మిగతా 2 లో



02

## ఇది ముగ్గురు కూతుళ్లు పంపిన జీతమా..?

పరిహారం తీసుకుంటూ తండ్రి గుండె పగిలేలా రోదన

ముగ్గురు కూతుళ్ల మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం

ఎల్లయ్య గౌడ్‌కు ప్రభుత్వం రూ.21 లక్షలు అందజేత

## రాష్ట్రంలో 'డ్రగ్, గన్ కల్చర్' తెచ్చిందే కేటీఆర్

సీఎం పై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన తుమ్మల



హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే

మిగతా 2 లో

## మళ్లీ తుపాకీ పట్టిన ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ సజ్జనార్

- గన్ అండ్ పిస్టల్ అకాడమీలో ఫైరింగ్ ప్రాక్టీస్
- సిటీ పోలీసు బృందంతో కలిసి సాధన



02





## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కాంగ్రెస్ ఫోకస్

- సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష
- ప్రచారానికి మూడు రోజులే గడువు
- పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక దిశానిర్దేశం

హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ జెండా పాతాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ పక్కా

మిగతా 2 లో

## బెట్టింగ్ యాప్స్‌కి ప్రచారం చేసిన వాళ్లను జైల్లో పెట్టాలి

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ డిమాండ్

నాకు ఎక్కడ పేరు వస్తుందో అని కోర్టుకు సెలవు ఇస్తున్నారు

ఆరోపించిన కేఏపాల్




.. వివరాలు 2లో

## ఓటు వేయాలంటే ఎపిక్‌కార్డు తప్పనిసరి

జూబ్లీహిల్స్ ఓటర్లకు సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి పిలుపు

గుర్తింపు కోసం 12 ప్రత్యామ్నాయ పత్రాలు

విదేశీ ఓటర్లకు ప్రత్యేక నిబంధన




హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నవంబర్ 11న జరగబోయే ఉపఎన్నికలో ఓటు వేయడానికి వచ్చే ప్రతీ ఓటరు తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డు తీసుకురావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల

మిగతా 2 లో



02

## నాలుగు రోజులు మద్యం దుకాణాలు బంద్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో ఆంక్షలు

నవంబర్ 9 నుంచి 12 వరకు మూతపడనున్న మద్యం దుకాణాలు



## చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణ మ్యాప్ సమర్పించాలి


- రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు
- ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సీజే ధర్మాసనం విచారణ
- తదుపరి విచాణ ఈ నెల 18వ తేదీకి వాయిదా

హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): నిర్దేశించిన చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. పాత బస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్

మిగతా 2 లో

# 'వందేమాతరం' @150

తెలంగాణ బ్యూరో, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దేశభక్తి మరియు జాతీయ సమైక్యతను పెంపొందించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం (నేడు) ఉదయం 10:00 గంటలకు వందేమాతరం గీతాన్ని తప్పనిసరిగా ఆలపించాలని ఆదేశించింది.



**ప్రభుత్వ ఆదేశాల వివరాలు:**

- నిర్వహణ సమయం: నేడు (నవంబర్ 7) ఉదయం సరిగ్గా 10:00 గంటలకు వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- **నిర్వహించాల్సిన సంస్థలు:**
- రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలు (స్కూళ్లు).
- కలెక్టరేట్‌లు.
- అన్ని ప్రభుత్వ కార్యాలయాలు.

ఉద్దేశం: వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను జారీ చేసింది.

ప్రజల భాగస్వామ్యం కోసం కేంద్రం విజ్ఞప్తి:

ఈ ఉత్సవంలో దేశంలోని ప్రజలందరూ పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే విజ్ఞప్తి చేసింది. స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని నింపుతూ, జాతీయ గర్వానికి ప్రతీకగా నిలిచిన ఈ గీతం యొక్క 150 వసంతాల వేడుకలను పౌరులందరూ ఐక్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఈ ఆదేశాలతో, రేపు రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలు మరియు ప్రభుత్వ కార్యాలయాలలో వందేమాతరం సామూహిక ఆలపన కార్యక్రమాలు ఉత్సవ వాతావరణంలో జరగనున్నాయి.

## మళ్లీ తుపాకీ పట్టిన ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ సజ్జనార్



హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఐపీఎస్ ఆఫీసర్ వీసీ సజ్జనార్ పేరు చెప్పగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది 'ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు' అనే. ఎందుకంటే ఇప్పటికే ఆయన ఎన్నో ఎన్‌కౌంటర్‌లు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మళ్లీ తుపాకీ పట్టారు. గురువారం ఉదయం హైదరాబాద్ శివార్లలోని తెలంగాణ గన్ అండ్ పిస్టల్ అకాడమీలో జరిగిన ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో ఆయన పాల్గొన్నారు. హైదరాబాద్ సిటీ పోలీసు బృందంతో కలిసి పిస్టల్‌తో షూటింగ్ ప్రాక్టీస్ చేశారు. ఫైరింగ్ ప్రాక్టీస్ సందర్భంగా సీపీ సజ్జనార్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. ఈ రోజు హైదరాబాద్ సిటీ పోలీస్ బృందంతో కలిసి టీజీపీఏ లో ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాను. రేంజ్ వద్ద మళ్లీ ఉండటం ఎప్పటిలాగే అద్భుతమైన అనుభూతి. బుల్స్‌ఐని (నిశానా గుండ్రాన్ని) తాకడం ఉత్సాహకరమైన అనుభవం అని పేర్కొన్నారు. సజ్జనార్ తుపాకీతో ఫైరింగ్ చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆయన తన సిబ్బందితో సమానంగా ప్రాక్టీస్‌లో పాల్గొనడం పట్ల నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణ మ్యాప్ సమర్పించాలి



మొదటి పేజీ తరువాయి

దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై గురువారం సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో నిర్మాణాల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని, పురావస్తు శాఖ అనుమతి లేకుండా మెట్రో నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. చారిత్రక కట్టడాల సమీపంలో ఎలాంటి పనులు చేపట్టొద్దన్న నిబంధనలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదని కోర్టుకు తెలిపారు. దీంతో ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ వాదనలు వినిపిస్తూ చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం లేకుండా మెట్రో నిర్మాణం కొనసాగుతోందని, పాతబస్తీ అభివృద్ధికి మెట్రో ఎంతో కీలకమని వాదన వినిపించారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ డిజైన్, నిర్మాణ పనుల గురించి సీజే ఏఏజీని ప్రశ్నించారు. దీంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ మెట్రో చేపట్టిందని, అభివృద్ధి పనులను అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారని ఏఏజీ కోర్టుకు తెలిపారు. దీంతో ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని, నిర్దేశించిన చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించి మ్యాప్ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచాణ ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది.

## బెట్టింగ్ యాప్స్‌కి ప్రచారం చేసిన వాళ్లను జైల్లో పెట్టాలి



న్యూ ఢిల్లీ, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ కి ప్రచారం చేసిన వాళ్లను జైల్లో పెట్టాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. గురువారం బెట్టింగ్ యాప్స్ కేసు రెండో కోర్టులో లిస్ట్ అయిందని, కానీ కోర్టుకు సెలవిచ్చారని అన్నారు. నాకు ఎక్కడ పేరు వస్తుందో అని, కోర్టుకు సెలవు ఇస్తున్నారని ఆరోపించారు. సుప్రీం కోర్టులో బెట్టింగ్ యాప్స్ కేసు విచారణ లిస్ట్ అయినా కోర్టు షట్ డౌన్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ వల్ల నష్టపోయిన వాళ్లకు న్యాయం జరగాలన్నారు. బెట్టింగ్ యాప్స్ పై సీబీఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఎందరో బలవుతున్నారని, ఎన్నో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెట్టింగ్ యాప్స్ కేసులో ఇప్పటికీ కేంద్రం కౌంటర్ వేయలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇన్ని బస్సుల ప్రమాదాలు జరుగుతున్నాయి, ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ రాజీనామా చేస్తున్నారా? అధికారులపై చర్యలు తీసుకుంటున్నారా? అని ప్రశ్నించారు. అలాగే ఈవీఎం లను తీసేసి బ్యాలెట్ పేపర్ ను తీసుకురావాలని అన్నారు. ఈవీఎం లు ఉన్నంత కాలం ఓడి పోతున్నామని ఆవేదన చెందారు. ఏపీలో తన ఛారిటీలపై పడుతున్నారని, ఛారిటీలకు ట్యాక్స్ ఉండవని స్పష్టం చేశారు. వచ్చేవారం ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాను. నన్ను ఆపడం ఎవరి తరం కాదని ధీమా వ్యక్తం చేశారు. నా జోలికి రావద్దు, శాపాలు పొందవద్దని హితవు పలికారు. ప్రపంచం మొత్తం నన్ను వాడుకుంటుంది. తెలుగు రాష్ట్రాలకు మేలు చేస్తామంటే ముఖ్యమంత్రులు ముందుకు రావడం లేదని కేఏపాల్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఓటు వేయాలంటే ఎపిక్ కార్డు తప్పనిసరి




మొదటి పేజీ తరువాయి

ప్రకారం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ముందు తమ ఓటరు ఫొటో ఐడీ కార్డు చూపించాలి. ఎపిక్ లేని వారు కింద పేర్కొన్న 12 ఫొటో గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకదాన్ని చూపించవచ్చని అన్నారు.

1. ఆధార్ కార్డు
2. ఎంఎన్‌ఆర్‌ఈజీఏ ఉద్యోగ కార్డు
3. బ్యాంకు లేదా పోస్టాఫీస్ జారీ చేసిన ఫొటో ఉన్న పాస్‌బుక్
4. హెల్త్ ఇన్స్యూరెన్స్ స్మార్ట్ కార్డు (ఆయుష్మాన్ భారత్ కార్డు సహా)
5. డ్రైవింగ్ లైసెన్స్
6. పాన్ కార్డు
7. నేషనల్ పాప్యులేషన్ రిజిస్టర్ (ఎన్‌పీఆర్) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు
8. భారత పాస్‌పోర్టు
9. ఫొటోతో ఉన్న పెన్షన్ పత్రం
10. ప్రభుత్వ, పీఎస్‌యూ లేదా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగి గుర్తింపు కార్డు
11. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అధికార గుర్తింపు కార్డు
12. సామాజిక న్యాయశాఖ జారీ చేసిన వికలాంగుల యూనిక్ ఐడీ కార్డు

విదేశీ ఓటర్లు 1950 లోని సెక్షన్ 20%ూ% ప్రకారం తమ మూల భారత పాస్‌పోర్టు చూపించాలి. ఓటరు సమాచారం స్లిప్‌లు పోలింగ్‌కు కనీసం ఐదు రోజుల ముందుగానే పంపిణీ చేస్తారు. అయితే అవి గుర్తింపు పత్రాలుగా ఉపయోగించరాదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ధృవీకరించుకుని, చెల్లుబాటు అయ్యే ఫొటో ఐడీతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి నవంబర్ 11న బాధ్యతగా ఓటు వేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సుప్రీంకోర్టు కమిటీ సమీక్ష



మొదటి పేజీ తరువాయి

నిర్వహించింది. హైదరాబాద్‌కు విచ్చేసిన కమిటీ చైర్మన్ న్యాయమూర్తి (రిటైర్డ్) అభయ్ మనోహర్ సాప్రే, సభ్యుడు సంజయ్ బందోపాధ్యాయ్‌లు సంబంధిత శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ప్రమాదం జరిగిన కారణాలను కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి ఈ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను కమిటీకి వివరించారు. అనంతరం కమిటీ చైర్మన్ సాప్రే అధికారులు పలు సూచనలు చేశారు. ఆర్టీసీ బస్సులతో పాటు అన్ని కమర్షియల్ వాహనాల ఫిట్‌నెస్‌ను మరోసారి సమగ్రంగా తనిఖీ చేయాలని, ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రతి వాహనం ఇన్సూరెన్స్, పర్మిట్, ఫిట్‌నెస్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎన్ హెచ్‌ఏఐ అధికారులను ఆదేశించారు. మైనింగ్ క్వారీల నుండి పరిమితికి మించి లోడ్లు తరలించకుండా చూడాలని మైనింగ్, రవాణా శాఖలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రోడ్డు భద్రత నిధిని ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది.

## ఇది ముగ్గురు కూతుళ్లు పంపిన జీతమా..?

తెలంగాణ బ్యూరో, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఇటీవల జరిగిన చేవెళ్ల బస్సు ప్రమాదం 19 కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు కన్నుమూయడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. చేతికివచ్చిన ముగ్గురు బిడ్డలను కోల్పోయిన తండ్రిని ఓదార్చడం ఎవ్వరి వల్ల కావడంలేదు. తాజాగా ఎల్లయ్య గౌడ్‌కు ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున రూ.21 లక్షల చెక్కును ప్రభుత్వం అందించింది. అయితే ఆ పరిహారం తీసుకుంటూ తండ్రి గుండెపగిలేలా ఏడ్చేశాడు. తన రెండో కూతురు ఉద్యోగం చేస్తూ నెలకు రూ.60వేలు సంపాదించేదని చెప్పారు. ఇప్పుడు తన ముగ్గురు కూతుళ్లు కలిసి పంపిన జీతమా? అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. దీంతో ఆ తండ్రి బాధ చూసి పక్కన ఉన్నవాళ్లు సైతం కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ముగ్గురు యువతుల్లో ఇద్దరు సాయి ప్రియ, నందిని కోఠి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో చదువుతున్నారు. మరో యువతి తనూష ఎంబీఏ చేస్తూ ఉద్యోగం చేస్తున్నట్టు తెలుస్తోంది. కాలేజీకి ఆలస్యం అవుతుందనే ముగ్గురూ ఆ బస్సుకు వెళ్లినట్టు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

## రాష్ట్రంలో 'డ్రగ్, గన్ కల్చర్' తెచ్చిందే కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ అని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కాంగ్రెస్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి



ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రచార పర్వంలో స్వయంగా రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటర్లను తమ వైపు ఆకర్శించే పని పెట్టుకున్నారు. మరోవైపు మంత్రులు, నేతలకు బాధ్యతలు అప్పగించి ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా జూబ్లీహిల్స్ బైపోల్ ఉప ఎన్నిక, ప్రచార సరళిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అందుబాటులో ఉన్న మంత్రులతో రివ్యూ నిర్వహించారు. ఈ సమీక్షలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రచారానికి గడువు మరో మూడు రోజులు మాత్రమే ఉండటంతో ప్రచార పర్వం ఎలా ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయంలో సీఎం మంత్రులకు కీలక దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే విషయంలో సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్ర బాగాన నిలపాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి




మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన నిలపాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో వైద్యాధికారులు, నర్సింగ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ సిబ్బంధి తో మాత శిశు సంరక్షణ, క్షయ వ్యాధి నియంత్రణ పైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలా పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ఇందుకొరకై జిల్లాలో బయ్యారం, కొత్తగూడ, గూడూర్, దోర్నకల్, తొర్రూర్, దంతాలపల్లి, నెల్లికుదురు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాదారణ ప్రసవాల ప్రోత్సాహక' కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంధి పైన తెల్పిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీలను తరలించి ప్రసవాలను చేయించాలని, గర్భిణి ల ప్రసవ%శీ% కోసం అంచనా వేసిన తేదీ పట్టికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సిబ్బంది వద్ద వుండాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంధితో ఈ నెలలో ఎన్ని సాదారణ ప్రసవాలను చేయిస్తారని అడుగుతూ ఒక వేళ చేయని ఎడల చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. అనంతరం క్షయవ్యాధి నియంత్రణ పై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు. క్షయ వ్యాధిని (టీబీ) అంతమొందించేందుకు క్షయ రహిత సమాజమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందని 2030 నాటికి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమం ద్వారా ఈ వ్యాధి నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపడుతుందని. ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు టీబీ రోగులకు పోష కాహారానికి ఆర్థిక సాయం అందించనున్నారని, జిల్లాలో టీబీ రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగు తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ క్షేత్ర స్థాయీ సిబ్బంధి క్షయ నివారణలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ సమావేశములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్లు విజయకుమార్, శ్రవణ్ కుమార్, ప్రత్యూష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు, రాజు, గీత, పురుషోత్తమ్, శారద, రామకృష్ణ, స్వామి, ఎన్హెచ్ఎం డిపిఓ నీలోహన, టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, నర్సింగ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించాం

**టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన**

**బకాయిలు వచ్చేవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం**

**రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు**






కామారెడ్డి జిల్లా, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు, స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడంతో ఒకవైపు విద్యార్థులు మరొకవైపు యాజమాన్యాలు,అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ ఫీజుబకాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు యాత్రలో స్వయంగా పాల్గొని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ వ్యతిరేక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని,వెంటనే ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకుని పూర్తి ఫీజు బకాయాలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్లను కళాశాలల నుండి పొందలేకపోతున్నారని యాజమాన్యాలు బకాయిలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్లను ఇస్తామని అంటున్నాయని దీనివలన ఉన్నత ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. వేలాదిమంది అధ్యాపకులు వివిధ కళాశాలలో పనిచేస్తున్నారని వారికి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందుల్లోకి వెళ్లిపోవడం జరిగిందని ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బకాయిల విడుదల కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రకటించి కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.విజిలెన్స్ దాడుల పేరుతో కళాశాలలను బెదిరించడం సరికాదని ఫీజుబకాయలను పూర్తిగా చెల్లించిన తర్వాత ఎలాంటి దాడులు చేసిన విద్యార్థ సంఘం స్వాగతిస్తామని అన్నారు ఫీజుల బకాయిలు అడిగినప్పుడు మాత్రమే విజిలెన్స్ దాడులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చాయా మరి రెండు సంవత్సరాల నుండి ఎందుకు దాడులు చేయలేదని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల ద్వంద వైఖరిని మానుకోవాలని లేకపోతే టిఆర్ఎస్ పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ పడుతుందని విషయాన్ని గుర్తుతెరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ బాధ్యులు మోతె రాజిరెడ్డి,రాష్ట్ర నాయకులు చౌట గణేష్, తోట మనోహర్ పటేల్, జహీరాబాద్ పార్లమెంట్ బాధ్యులు అంజల్ రెడ్డి, సతీష్, రాజు, నవీన్, సందీప్, రమేష్, నందకిషోర్ లు పాల్గొనడం జరిగింది.

# సుడిగాలికి ధ్వంసం అయిన పంటలను జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): బారి సుడిగాలికి ధ్వంసం అయిన పంటలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. పలిమెల మండలం లెంకల గడ్డ శివారు అటవి ప్రాంత పంట పొలాలలో మంగళవారం బారి సుడిగాలి ప్రభావానికి పంటలు, అడవిలో చెట్లు కూలిపోగా సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంటలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలి అని అధికారులను ఆదేశించారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వాహనం వెళ్ళదానికి అవకాశం లేకపోగా మోటార్ సైకిల్ పై అటవీ శాఖ అధికారులతో కలిసి వెళ్లి నేలకొరిగిన వృక్షాలను పరిశీలించారు. అటవి ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి అడవుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి అనీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ సునీల్, ఎంపిడిఓ సాయి పవన్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



వెంకటాపూర్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): గురువారం వెంకటాపూర్ మండలములోని లక్ష్మీదేవిపేట గ్రామము నందు గల ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా నడుపుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, దళారులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని, ఎప్పటికప్పుడు ట్యాబ్ నందు రైతుల వివరాలు నమోదు చేసి మద్దతు ధర మరియు బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాప్యం చేసినచో తక్షణమే చర్య తీసుకోకపోవడం జరుగుతోందని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు బి.రాంపతి, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యం



వెంకటాపూర్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. గురువారం వేంకటపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామము లోని మారేడుగొండ చెరువులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ & స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు సాదు రఘు, జిల్లా మత్స్య శాఖ అధికారి టి.సల్మాన్ రాజు, లక్ష్మీదేవిపేట సొసైటీ అధ్యక్షుడు సాదు శంకర్ లతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-2026 సం//నకు (478) సీజనల్ చెరువులు, (02) రిజర్వాయర్ లు మరియు (08) పెరినియల్ చెరువులలో 1,57,55,224 లక్షలచేప పిల్లల విడుదల/పంపిణీ కొరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. చేప పిల్లల పంపిణి ద్వారా చేపల ఉత్పతి మరియు దిగుబడులు పెరగడం, మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగడం, దళారుల ప్రమేయం తగ్గడం, మత్స్య కారులు స్వేచ్ఛగా అమ్ముకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలోని వినియోగదారులకు తాజా చేపలు అందుబాటు ధరలకు దొరకడం, ఇతర ప్రాంతాలకుఎగుమతులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ టెక్నికల్ ఆఫీసర్ పి.రమేష్, ఎఫ్.ఎ.ఎన్. మౌనిక, ప్రజా ప్రతినిధులు, మత్స్య కారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిపాల్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): పరకాల మండలం పోచారం గ్రామంలో ఇటీవలే పిడుగుపాటుతో మృతిచెందిన కూస(గోనె) మహిపాల్ కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా మహిపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘటన వివరాలు కుటుంబసభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పిడుగు పాటుతో మృతిచెందిన మహిపాల్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే తక్షణ సహాయాన్ని వెంటనే అందేలా చూడాలన్నారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి 4 కోట్ల విలువైన భూమిని రిజిస్ట్రేషన్


## మాట నిలబెట్టుకున్న రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం 4 కోట్ల విలువైన తన సొంత భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారికంగా వ్యవసాయ శాఖకు కోదండరెడ్డి రిజిస్ట్రేషన్ చేశారు. ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ తరఫున రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా, ఏడీఏ సుజాత, ఏవో రవినాథ్ పాల్గొన్నారు. కోదండరెడ్డి మంచి మనసుకు రాష్ట్రం మొత్తం ఫిదా అవుతోంది. కోట్ల విలువు చేసే భూమిని ప్రభుత్వానికి అప్పగించడంపై ప్రజలు, అధికారులు ప్రశంసలు కురిపిస్తున్నారు. రెండు నెలల క్రితమే తన సొంత గ్రామం ఐనా యాచారం గ్రామంలోని 4 కోట్ల విలువ చేసే 2 వేల గజాల స్థలాన్ని, అందులో వున్న భవనాన్ని వ్యవసాయశాఖకు రాసివ్వనున్నట్లు కోదండరెడ్డి ప్రకటించారు. యాచారం మండలంలోని రైతులు పండించే ఉత్పత్తుల నిల్వ, ఇతర వ్యవసాయ పరికరాలు, పనిముట్లు పెట్టుకోడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంది. శాశ్వతంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలంటే ప్రభుత్వానికి రాసిస్తే బాగుంటదనే ఆలోచనతో కోదండరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలోనే ఈ విషయాన్ని స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి చెప్పారు. దానికి సంబంధించి అధికారికంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది.

# 150 సంవత్సరాల జాతీయ గీతం 'వందేమాతరం'

## సంవత్సరపు స్మారకోత్సవాన్ని ప్రారంభించనున్న ప్రధాని




న్యూ ఢిల్లీ, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): జాతీయ గీతం 'వందేమాతరం' 150 సంవత్సరాల జ్ఞాపకార్థం ఏడాది పొడవునా జరిగే కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు న్యూఢిల్లీలో ప్రారంభించనున్నారు. జాతీయ గీతం 150 సంవత్సరాల జ్ఞాపకార్థం ప్రారంభోత్సవ వేడుకను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం నేటి నుండి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా నిర్వహించబడే జాతీయ గీత స్మారకోత్సవాన్ని అధికారికంగా ప్రారంభిస్తుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మరియు జాతీయ గర్వం మరియు ఐక్యతను రేకెత్తిస్తూనే ఉన్న ఈ కాలాతీత కూర్పు 150 సంవత్సరాలను జరుపుకోవడానికి ఏడాది పొడవునా జరిగే ఈ స్మారకోత్సవం ఉపయోగపడుతుంది. జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలను నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం గత నెల 1వ తేదీన ఆమోదం తెలిపింది. ప్రారంభోత్సవ వేడుకల్లో 150 సంవత్సరాల వందేమాతరం చరిత్రపై క్యూరేటెడ్ ఎగ్జిబిషన్ టూర్ ఉంటుంది. ఒక చిన్న డాక్యుమెంటరీ చిత్రం ప్రదర్శన మరియు స్మారక స్టాంపు మరియు నాణెం విడుదల కూడా ఉంటుంది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన మహిళా క్రికెట్ జట్టు

న్యూ ఢిల్లీ, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఐసిసి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ 2025 విజేత భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులు గురువారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అధ్యక్షురాలు ద్రౌపది ముర్మును కలిశారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, అధ్యక్షుడు ముర్ము జట్టును అభినందించారు మరియు వారు చరిత్ర సృష్టించారని మరియు యువ తరానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ జట్టు వివిధ ప్రాంతాలు, సామాజిక నేపథ్యాలు మరియు పరిస్థితులను సూచిస్తుందని మరియు భారతదేశాన్ని ఒక జట్టుగా ప్రతిబింబిస్తుందని అధ్యక్షులు అన్నారు.



# సింగరేణి ఉత్పత్తి లక్ష్యాలు, లోటు భర్తీకి పిలుపు

## రోజుకు 2.40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

## భద్రత, ప్రధాన వ్యాపారంపై దృష్టి

## ప్రమాద నివారణపై ప్రత్యేక శ్రద్ధ

## కొత్త ప్రాజెక్టుల పురోగతి సమీక్ష

## సమీక్షా సమావేశం విధానంలో మార్పు




హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్‌తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీగా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు రంభించుకోవాలన్నారు. ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన చైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు.

# సచివాలయ ప్రాంగణంలో సోలార్ ఎనర్జీతో కారు పార్కింగ్

## కానోపీని నిర్మించే ప్రాజెక్టుకు ఆమోదం

## సుమారు రూ.17 కోట్లు విలువ ఉంటుందని వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సచివాలయ ప్రాంగణంలో సోలార్ ఎనర్జీతో నడిచే కారు పార్కింగ్ కానోపీని నిర్మించే ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. దాని విలువ సుమారు రూ.17 కోట్లు ఉంటుందని అధికారులు వెల్లడించారు. సచివాలయ ప్రాంగణంలోని నైరుతి, వాయువ్య విభాగాల్లో వాహనాల పార్కింగ్ ప్రాంతాన్ని కవర్ చేసే సోలార్ - ప్యానెల్ పైకప్పు నిర్మాణంతో బహుళ- స్థాయి పార్కింగ్ (G+2) సౌకర్యంతో కానోపీ రూపుదిద్దుకోనుంది. పునరుత్పాదక శక్తితో పాటు మౌలిక సదుపాయాలతో అనుసంధానించడం, సిబ్బంది, సందర్శకులకు పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరచడం, వేసవిలో వేడి ప్రభావాన్ని తగ్గించడం, పరిపాలనా సముదాయంలో భూ వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం.

అయితే, తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ కలిసి సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టనున్నాయి. భవిష్యత్తు విస్తరణ, డ్రైవర్ల విశ్రాంతి గదులు వంటి సౌకర్యాలను కూడా ఈ కానోపీ అందించనుంది.

# నేడు జరగబోయే కేబినెట్ సమావేశం వాయిదా

## తిరిగి ఈ నెల 12న కేబినెట్ భేటీ

## సచివాలయం నుంచి వెలువడిన అధికారిక ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నేడు జరగబోయే కేబినెట్ సమావేశం వాయిదా పడింది. తిరిగి ఈ నెల 12న మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ భేటీని నిర్వహించనున్నట్లు సచివాలయం నుంచి గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, స్థానిక ఎన్నికల్లో పోటీకి అడ్డుగా ఉన్న ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేస్తూ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆ ఫైలుపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మా ఆమోదం తెలపడంతో న్యాయ శాఖ గెజిట్ విడుదల చేసింది.




# నాలుగు రోజులు మద్యం దుకాణాలు బంద్

హైదరాబాద్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో నాలుగు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆంక్షలు విధించారు. నవంబర్ 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక చాలా ఖరీదుగా మారిందని ఇటీవల వార్తలు వచ్చాయి. ఎలాగైనా గెలిచితీరాలనే పట్టుదల అన్ని ప్రధాన పార్టీల్లో కనిపిస్తున్నది. అందుకే ఖర్చుకు వెనకాడటం లేదు. పోటీలు పడి మరీ డబ్బులు కుమ్మరించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. నామినేషన్ దాఖలు నాటి నుంచి పోలింగ్ ముగిసేవరకు బరిలో నిలిచిన మూడు ప్రధాన పార్టీలు సుమారు రూ.300 కోట్ల వరకు ఖర్చు చేయొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పోల్ మేనేజ్‌మెంట్ కోసం పార్టీలు పక్కా ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఒక ఓటుకు రూ.2 వేలు నుంచి రూ.3 వేలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్టు టాక్. ఈ క్రమంలోనే మద్యం ప్రలోభాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.



## బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లకు పనిచేసే సహజసిద్ధమైన పదార్థాలు..

# రోజూ తీసుకుంటే ఎంతో మేలు..

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు మనకు భిన్న రకాల రోగాలు వస్తాయి. చాలా మందికి ఈ ఇన్ఫెక్షన్లతో ముందుగా జ్వరం వస్తుంది. అది తీవ్రతరం అయ్యాక మనం చికిత్స తీసుకుంటాం. డాక్టర్లు మనకు బ్యాక్టీరియా అయితే యాంటీ బయాటిక్స్, వైరస్ ఇన్ఫెక్షన్ అయితే యాంటీ వైరల్ మందులను ఇస్తారు. దీని వల్ల ఇన్ఫెక్షన్ తగ్గిపోతుంది. సూక్ష్మ క్రిములను తట్టుకునే శక్తి మనకు లభిస్తుంది. అయితే ఈ ఇన్ఫెక్షన్లు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ ఇన్ఫెక్షన్ ఏదైనా సరే మన ఇంట్లోనే ఉండే కొన్ని పదార్థాలు సహజసిద్ధమైన యాంటీ బయాటిక్స్, యాంటీ వైరల్ మందులుగా పనిచేస్తాయి. కనుక ఇన్ఫెక్షన్ వచ్చిన వారు డాక్టర్ ఇచ్చిన మందులతోపాటు ఆయా పదార్థాలను తీసుకోవాలి. దీని వల్ల ఇన్ఫెక్షన్ నుంచి త్వరగా బయట పడవచ్చు. జ్వరం కూడా త్వరగా తగ్గిపోతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారు.



**అల్లం..**

అల్లాన్ని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే అల్లం సహజసిద్ధమైన యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. కనుక ఇది ఒక్కటే అనేక ఇన్ఫెక్షన్లకు మందుగా పనిచేస్తుంది. అల్లంలో జింజరాల్, టర్పెనాయిడ్స్, షోగోల్స్, జెరుమ్‌బోన్, జింజరోన్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అలాగే శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తాయి. కనుక అల్లం రసంను రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీన్ని రోజుకు 2 సార్లు భోజనానికి ముందు ఒక టీస్పూన్ మోతాదులో తాగాలి. దీని వల్ల అన్ని రకాల ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్‌ల వల్ల వచ్చే జ్వరం తగ్గుతుంది. అల్లం రసం తాగకపోయినా నేరుగా చిన్న అల్లం ముక్కను తీసుకుని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**ఉల్లిపాయలు..**

ఉల్లిపాయలను కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఉల్లిపాయలు లేకుండా అసలు కూరలను చేయరు. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. వీటిల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలను సిస్టీన్ సల్ఫాక్సైడ్స్ అని పిలుస్తారు. అలాగే ఉల్లిపాయల్లో శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక రోగాలను తగ్గిస్తాయి. రోజూ భోజనంలో పచ్చి ఉల్లిపాయలను రెండు పూటలా తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఉల్లిపాయల్లో ఫైటో న్యూట్రియెంట్స్ సైతం అధికంగా ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్లపై నేరుగా పోరాటం చేస్తాయి. వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు ఉల్లిపాయలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వ్యాధులను త్వరగా తగ్గించుకోవచ్చు.

**వెల్లుల్లి, తేనె, పసుపు..**

ఉల్లిపాయల్లాగే వెల్లుల్లి కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీన్ని కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది వంటలకు చక్కని రుచి, వాసనను అందిస్తుంది. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తుంది. ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిని నేరుగా తినవచ్చు. లేదా కాస్త వేయించి కూడా తినవచ్చు. అలాగే తేనె కూడా ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగాలను నయం చేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ రెండు పూటలా ఒక టీస్పూన్ మోతాదులో తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అలాగే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో పసుపు కూడా అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగుతుంటే ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. ఇలా ఆయా వంటింటి పదార్థాలు ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.



## ఎరుపు రంగు ముల్లంగిని

# లైట్ తీసుకోకండి..

### దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..

మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే కూరగాయల్లో ముల్లంగి కూడా ఒకటి. ఇది మనకు తెలుపు, ఎరుపు రెండు రంగుల్లో లభిస్తుంది. సాధారణంగా చాలా మంది తెలుపు రంగు ముల్లంగిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే వాస్తవానికి ఎరుపు రంగు ముల్లంగి కూడా మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఎరుపు రంగు ముల్లంగినే గ్లోబ్ రాడిష్ అని కూడా పిలుస్తారు. ఇది చూసేందుకు పింక్ రంగులోనూ కనిపిస్తుంది. మిరియాల వంటి ఘాటు రుచిని, క్రిస్పీ గుజ్జును కలిగి ఉంటుంది. ఎరుపు రంగు ముల్లంగి మనకు అనేక పోషకాలను అందిస్తుంది. దీన్ని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఎరుపు రంగు ముల్లంగి కూడా ఘాటుగానే ఉంటుంది కనుక దీన్ని రోజూ నేరుగా తినడం ఇబ్బందిగా ఉంటుంది. కనుక దీన్ని రోజూ జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

ఎరుపు రంగు ముల్లంగిలో నీరు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ముఖ్యంగా మలబద్దకాన్ని తగ్గిస్తాయి. శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లేలా చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ శుభ్రంగా ఉంటుంది. పేగుల్లోని టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. ఎరుపు రంగు ముల్లంగిలో చాలా స్వల్ప మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. ఈ ముల్లంగిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇలా ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. అలాగే ఈ ముల్లంగి జ్యూస్‌ను రోజూ తాగుతుంటే లివర్ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. లివర్ లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ శుభ్రంగా మారుతుంది. పైత్య రసాల ఉత్పత్తి మెరుగు పడుతుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. కొవ్వులు సులభంగా జీర్ణం అవుతాయి. పిత్తాశయం ఆరోగ్యం మెరుగు పడుతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

ఎరుపు రంగు ముల్లంగిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిలో ఆంథోసయనిన్స్ అధికంగా ఉంటాయి. వీటి వల్లే ముల్లంగి ఎరుపు రంగులో కనిపిస్తుంది. ఆంథోసయనిన్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయి. శరీరంలో వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా రక్త నాళాల వాపులు తగ్గిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఈ ముల్లంగిలో విటమిన్ సి కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ముల్లంగిలో పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది రక్త నాళాలను వెడల్పుగా చేసి ప్రశాంతంగా మారుస్తుంది. శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ ముల్లంగి ఎంతో మేలు చేస్తుంది. రోజూ వీటి జ్యూస్‌ను తాగుతుంటే బీపీని నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

## పసికందుకు సరిపడా

# పాలు లేని తల్లులు..

### ఈ చిట్కాలను పాటించండి.. ఎంతో ఉపయోగం ఉంటుంది..!

శిశువులకు తల్లిపాలు ఎంతో అవసరం అన్న విషయం అందరికీ తెలిసిందే. చిన్నారులకు తల్లిపాలను తాగించడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. భూమిపై ఏ ఆహారంలోనూ లేని పోషకాలు తల్లిపాలలో లభిస్తాయని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. అందుకనే తల్లులు కచ్చితంగా పిల్లలకు పాలు ఇవ్వాలని సూచిస్తుంటారు. పిల్లలకు తల్లిపాలు లభించడం వల్ల వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పోషకాలు సరిగ్గా లభిస్తాయి. వారు చురుగ్గా ఉంటారు. ప్రతిభావంతులుగా మారుతారు. తెలివితేటలు పెరుగుతాయి. జన్యు సంబంధమైన లేదా వంశపారంపర్య వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక పసికందులకు కచ్చితంగా తల్లిపాలను ఇవ్వాల్సి ఉంటుంది. అయితే కొందరు తల్లుల్లో పాలు సరిగ్గా ఉత్పత్తి కావు. అలాంటి వారు కొన్ని చిట్కాలను పాటించడం వల్ల ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.



**మెంతులు, మునక్కాయలు..**

ఒక కప్పు నీటిలో ఒక టీస్పూన్ మెంతులను వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీటిని వడకట్టి అందులో ఒక టీస్పూన్ తేనెను కలిపి తాగాలి. ఇలా రోజుకు మూడు సార్లు తాగితే తల్లుల్లో పాలు ఉత్పత్తి అవుతాయి. మెంతుల్లో ఉండే ఫైటోఈస్ట్రోజన్ పాలను ఉత్పత్తి చేస్తుంది. దీని వల్ల పాలు రావడం లేదని బెంగ పడాల్సిన అవసరం ఉండదు. అలాగే మునక్కాయలు కూడా ఈ సమస్య నుంచి బయట పడేలా చేస్తాయి. మునక్కాయలను తీసుకుని వాటిపై ఉండే పొట్టు తీసి అనంతరం వాటిని చిన్న ముక్కలుగా కట్ చేయాలి. తరువాత వాటిని మిక్సీలో వేసి బాగా పట్టుకోవాలి. అనంతరం వడకట్టి రసం తీయాలి. దాన్ని అర కప్పు మోతాదులో తాగాలి. ఇలా రోజుకు ఒకసారి తాగుతుంటే ఫలితం ఉంటుంది. పాలు బాగా వృద్ధి చెందుతాయి.

**సోంపు గింజలు, వెల్లుల్లి..**

సోంపు గింజలను వాడుతున్నా కూడా బాలింతలు ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇందుకు గాను ఒక పాత్రలో కొన్ని నీటిని తీసుకుని అందులో కొన్ని సోంపు గింజలు వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీటిని వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. ఇలా రోజుకు 2-3 సార్లు చేయాలి. దీని వల్ల కూడా పాలు బాగా ఉత్పత్తి అవుతాయి. అలాగే రోజూ వెల్లుల్లిని ఆహారంలో భాగం చేసుకున్నా ఉపయోగం ఉంటుంది. వెల్లుల్లిలో లాక్టోజెనిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తింటే బాలింతల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. రోజూ రెండు వెల్లుల్లి రెబ్బలను కాస్త దంచి తినాలి. లేదా అందులో కాస్త తేనె కలిపి తినవచ్చు. వెల్లుల్లి రసం తాగుతున్నా ఉపయోగం ఉంటుంది. దీని వల్ల కూడా బాలింతల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది.

**దాల్చిన చెక్క, బాదంపప్పు..**

పాలు రాని తల్లులు లేదా పాలు సరిపోను లేని వారు దాల్చిన చెక్కను తీసుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఇది కూడా వారికి ఎంతో మేలు చేస్తుంది. దాల్చిన చెక్కతో డికాషన్ తయారు చేసి తాగుతుండాలి. దాల్చిన చెక్కను లేదా పొడిని నీటిలో వేసి మరిగించి అనంతరం ఆ నీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. అవసరం అనుకుంటే అందులో కాస్త తేనె కలుపుకోవచ్చు. ఇలా ఈ మిశ్రమాన్ని తాగుతున్నా కూడా ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే తల్లులు బాదంపప్పును కూడా రోజూ తినవచ్చు. ఇందులో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. తల్లులకు ఎంతో మేలు చేస్తాయి. బాదంపప్పును రోజూ గుప్పెడు మోతాదులో తీసుకుని నీటిలో నానబెట్టి తింటుండాలి. లేదా బాదంపప్పులను మెత్తగా చేసి మిక్సీ పట్టి పాలను తయారు చేసి ఆ పాలను కూడా తాగవచ్చు. దీని వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా తల్లులు ఆయా చిట్కాలను పాటించడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుంది. పసికందులకు కావల్సినన్ని పాలు లభిస్తాయి. దీంతో వారు ఆరోగ్యంగా ఉంటారు.



# పెద్దలకు ప్రత్యేక ఆహారం!

మనదేశం 'యువ భారత్'గా వెలిగిపోతున్నది. గణాంకాలను పరిశీలిస్తే.. యువతే ఎక్కువ సంఖ్యలో కనిపిస్తున్నది. అదే సమయంలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్యా.. ఇక్కడ అధికంగానే ఉన్నది. దాదాపు 14 కోట్ల మంది వృద్ధులకు భారత్ నీడనిస్తున్నది. 2050 నాటికి.. ఆ సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉన్నది. కానీ, పెద్దవాళ్ల ఆరోగ్యం మాత్రం అధిక నిర్లక్ష్యానికి గురవుతున్నది. ఈ క్రమంలో వారి ఆరోగ్యానికి మందులతో కాకుండా.. ఆహారంతోనే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉన్నది.

వృద్ధాప్యం అంటే అనారోగ్యం కాదు. అదో శారీరక మార్పు మాత్రమే! వయసు పెరిగే కొద్దీ.. కండరాల ద్రవ్యరాశి తగ్గుతుంది. రక్తంలో చక్కెరశాతం పెరుగుతుంది. ఫలితంగా, ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఈ క్రమంలో అనేక శారీరక మార్పులు సంభవిస్తాయి. ఈ మార్పులను అర్థం చేసుకుంటూ, అందుకు అనుగుణంగా ఆహారాన్ని అందిస్తే.. వృద్ధుల ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది.

**పోషకాల అవసరం..**

వయసు పెరిగేకొద్దీ శరీరానికి పోషకాల అవసరం పెరుగుతుంది. కానీ, జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపులోని ఆమ్లం, ఎంజైమ్‌ల స్థాయులూ తగ్గుతాయి. ఫలితంగా, ప్రొటీన్ శోషణపై ప్రతికూల ప్రభావితం పడుతుంది. ఇలాంటి సమయంలో పెద్దవాళ్లకు గంజి, పులియబెట్టిన ఆహారాలు, తేలికైన సుగంధ ద్రవ్యాలు, అప్పుడే వండిన భోజనం అందించాలి. ఇవన్నీ జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. పోషకాల శోషణను మెరుగుపరుస్తాయి. పెద్దల ఆహారంలో కూరగాయలు ఎక్కువగా ఉండేలా జాగ్రత్త పడాలి. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను పూర్తిగా పక్కన పెట్టాలి. ఇక ఒక్కపూట కూడా భోజనం మానేయడం మంచిదికాదు. పోషకాహారంతోపాటు అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటే.. మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది. ఇక వృద్ధాప్యంలో పలకరించే బ్రెయిన్ ఫాగ్ కూడా ఆమడదూరం పారిపోతుంది. ఎందుకంటే.. న్యూరోట్రాన్స్‌మిటర్ కార్యకలాపాలు తగ్గడానికీ, శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు లేకపోవడానికీ సంబంధం ఉంటుందని పలు సర్వేలు తేల్చాయి కూడా.

# ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా

**నాలుగో టీ20లో సూపర్ విక్టరీ**
**48 పరుగుల తేడాతో విజయం**
**అద్భుతంగా రాణించిన భారత బౌలర్లు**
**5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో భారత్ ఆధిక్యం**
**మూడు వికెట్లతో రాణించిన వాషింగ్టన్ సుందర్**




క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా లు తలా ఓ వికెట్ పడగొట్టారు. అంతక ముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46-39 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కొంచెంలో హాఫ్ సెంచరీని చేజార్చుకున్నాడు. అభిషేక్ శర్మ (28-21 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), శివమ్ దూబె (22-18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (20-10 బంతుల్లో 2 సిక్సర్లు) పర్వాలేదనిపించారు. ఇక చివరిలో అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 11 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. జితేశ్ శర్మ (3), తిలక్ వర్మ (5)లు విఫలం అయ్యారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు. భారత బ్యాటర్లు తడబడ్డారు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(39 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46) జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించడంతో టీమిండియా 168 పరుగుల సాధారణ లక్ష్యం నమోదు చేసింది. నాథన్ ఎల్లిస్(3/21), ఆడమ్ జంపా(3/45) మూడేసి వికెట్లతో భారత పతనాన్ని శాసించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులే చేసింది.అభిషేక్ శర్మ(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28), శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23), సూర్యకుమార్ యాదవ్(10 బంతుల్లో 2 సిక్స్‌లతో 20) దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు పారేసుకున్నారు. చివర్లో అక్షర్ పటేల్(11 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ 160 పరుగుల మార్క్ ధాటింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా మూడేసి వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ చెరో వికెట్ పడగొట్టారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు మెరుగైన ఆరంభమే దక్కింది. కానీ తొలి ఓవర్‌లోనే అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్జేవియర్ బార్ట్‌లెట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అభిషేక్ తనదైన శైలిలో పరుగులు రాబట్టలేకపోయాడు. మరోవైపు పేలవ ఫామ్ ఒత్తిడితో శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో భారత్ 49 పరుగులే చేసింది. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన అభిషేక్ శర్మ అదే ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బ్యాటింగ్ అవకాశం ఇవ్వాలని శివమ్ దూబేను ఫస్ట్ డౌన్‌లో పంపించగా అతను జాగ్రత్తగా ఆడాడు. క్రీజలో సెట్ అయిన శుభ్‌మన్ గిల్ కూడా ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. దాంతో ఒత్తిడికి గురైన శివమ్ దూబే ఎదురు దాడికి దిగాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది జోరు కనబర్చినప్పటికీ.. అతన్ని నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ సూర్య వచ్చిరావడంతో జంపా బౌలింగ్‌లో వరుసగా రెండు భారీ సిక్స్‌లు బాదాడు. అప్పటి వరకు నిదానంగా ఆడిన శుభ్‌మన్ గిల్ కూడా భారీ సిక్సర్ బాది హాఫ్ సెంచరీకి చేరువయ్యాడు. కానీ నాథన్ ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 39 బంతులాడిన గిల్.. 46 పరుగులే చేశాడు. అతని స్లో బ్యాటింగ్ ఇతర బ్యాటర్లపై ప్రభావం చూపింది. తిలక్ వర్మ(5), జితేశ్ శర్మ(6) అంచనాలు అందుకోకపోగా.. వాషింగ్టన్ సుందర్(12), అర్ష్‌దీప్ సింగ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. వరుణ్ చక్రవర్తి సాయంతో అక్షర్ పటేల్(21 నాటౌట్) దూకుడుగా ఆడి పోరాడే లక్ష్యాన్ని అందించాడు. శుభ్‌మన్ గిల్ కాస్త వేగంగా ఆడి ఉంటే టీమిండియా మరో 10-20 పరుగులు అదనంగా చేసి ఉండేది.






# వరల్డ్ కప్ విజేతకు అరుదైన గౌరవం..

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుపై ప్రస్తుతం ప్రశంసల వర్షం కురుస్తోంది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారిగా ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకున్న టీమ్ ఇండియాలోని క్రీడాకారులకు పలువురు ప్రముఖులు, క్రీడా సంస్థలు బహుమతులను ప్రకటిస్తున్నాయి. ఈ సందర్భంగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ భారత జట్టుకు చెందిన స్టార్ వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్?కు అరుదైన బహుమతిని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఆమె అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహూకరించనున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్, ప్రపంచకప్ విజయంలో తన మెరుపు బ్యాటింగ్‌తో కీలక పాత్ర పోషించారు. ఈ గొప్ప ప్రదర్శనకు గుర్తింపుగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ఆమెను ఘనంగా సన్మానించాలని నిర్ణయించింది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్, రిచా ఘోష్‌కు గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహుమతిగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ బంతి, బ్యాట్‌పై భారత పురుషుల జట్టు మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, అలాగే మహిళల క్రికెట్ దిగ్గజ క్రీడాకారిణి ఝులన్ గోస్వామి సంతకాలు చేసి అందించనున్నారు. రిచా ఘోష్‌ను సన్మానించే ఈ నిర్ణయంపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ హర్షం వ్యక్తం చేశారు. "రిచా ఘోష్‌ను గౌరవించడం అసోసియేషన్‌కు చాలా గర్వకారణం. ఆమె తన అద్భుత ప్రదర్శనతో బెంగాల్‌కే కాకుండా యావత్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది," అని గంగూలీ అన్నారు. "రిచా ప్రపంచ వేదికపై అద్భుతమైన ప్రతిభ, సంయమనం, పోరాట స్ఫూర్తిని చూపింది. భారత క్రికెట్‌కు ఆమె చేసిన ఈ గొప్ప సహకారానికి గుర్తుగా, గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్ అందించడం మా తరపున ఒక చిన్న గౌరవం మాత్రమే" అని గంగూలీ అన్నారు. మహిళల ప్రపంచకప్‌లో రిచా ఘోష్ బ్యాటింగ్ ప్రదర్శన టీమిండియా విజయంలో ముఖ్యమైంది. ఈ టోర్నమెంట్‌లో రిచా 8 ఇన్నింగ్స్‌లలో మొత్తం 235 పరుగులు చేసింది. ఆమె పరుగులు చేసిన విధానం మరింత ము ఖ్యం. ఆమె 133.52 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసింది, ఇది ఆ టోర్నమెంట్‌లో ఉత్తమ స్ట్రైక్ రేట్గా నమోదైంది. కీలకమైన మ్యాచ్‌లలో చివర్లో వచ్చి ఆమె బాదిన బౌండరీలు, సిక్సర్లు భారత జట్టుకు ఎన్నో విజయాలను అందించాయి. టోర్నమెంట్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన టాప్-5 క్రీడాకారులలో రిచా కూడా ఉంది.

# సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసు నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను ఎన్?ఫోర్స్?మెంట్? డైరెక్టరేట్ (ఈడీ)అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇటీవల ఇదే కేసులో రైనా, ధావన్ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు మోసం చేసి రూ.కోట్లు పన్నులు ఎగవేసినట్లు వెల్లడైంది. అందుకే గతంలోనే ఈ ఇద్దరికీ ఆడీ సమన్లు జారీ చేసి, విచారించింది. తాజాగా ఈ ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్ 1%ఇదీవ్%కు ధావన్ ప్రమోషన్స్ చేస్తూనే భాగస్వామిగా ఉన్నాడని ఈడీ అనుమానిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్?తో ధావన్‌కు ఏం సంబంధం అనే కోణంలో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగానే గత సెప్టెంబర్‌లో ఈడీ విచారించి, వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది. అటు బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడన్న అభియోగాలపై రైనాను కూడా ఇప్పటికే 8 గంటలకు పైగా విచారించింది. అతడికి కూడా బెట్టింగ్ యాప్స్‌లో షేర్ ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. గత 18ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వివిధ స్పోర్ట్స్ ఈవెంట్లపై బెట్టింగ్ వేస్తే భారీ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. ఈ ఆటగాళ్ల నుంచి యాప్‌కు సంబంధించిన లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాల గురించి ఈడీ సమాచారాన్ని సేకరించింది. ప్రస్తుతానికైతే ఈ ఇద్దరూ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే 70 భాషల్లో ఈ యాప్ ఉండడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈడీ దర్యాప్తు ప్రారంభ దశలో ఉంది. ఈ అక్రమ యాప్ ప్రమోషన్‌లో లేదా మరేదైనా విధంగానైనా ఆటగాళ్ల పేర్లు లేదా ఫొటోలను ఉపయోగించారా అనే దానిపై ఏజెన్సీ దృష్టి పెట్టింది. వీళ్లతోపాటు ఇదే కేసు విషయంలో యువీ, ఊతప్పకు కూడా ఈడీ నోటీసులిచ్చింది.




## ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదు

**సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ వెల్లడి**

ఎంఎస్ ధోనీ ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఇది. వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ఆడతాడా..? లేదా..? అని ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్న నేపథ్యంలో సీఎస్‌కే సీఈఓ కాశి విశ్వనాథన్ సూపర్ న్యూస్ చెప్పారు. ధోనికి ఇప్పుడే రిటైర్‌మెంట్ అయ్యే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చేశారు. ఈ విషయం గురించి తాను కూడా ధోనీతో మాట్లాడతానని తెలిపారు. ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో తప్పుకోగా.. ఎంఎస్ ధోనీ మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ చరిత్రలో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో చివరి స్థానంలో నిలిచింది. దీంతో ధోని ఐపీఎల్‌కు గుడ్ బై చెబుతాడేమో అని ఫ్యాన్స్ కంగారు పడుతున్న వేళ రిటైర్‌మెంట్‌పై క్లారిటీ రావడం శుభపరిణామం. ధోని కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ 2010, 2011, 2018, 2021, 2023 సీజన్స్‌లో విజేతగా నిలిచింది. అత్యధిక టైటిల్స్ నెగ్గిన కెప్టెన్‌గా రోహిత్ శర్మతో ధోనీ సమంగా ఉన్నాడు. రిటైర్‌మెంట్‌పై కూడా ఇటీవల ధోని ఇటీవల స్పందించాడు. ఐపీఎల్‌కు ఇంకా 4-5 నెలలు సమయం ఉందని.. తాను ఆగిపోయానని చెప్పడం లేదన్నాడు. ఆలోచించడానికి టైమ్ ఉందని.. తరువాత నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ప్రతి ఏడాది బాడీ ఫిట్‌గా ఉంచేందుకు శాతం ఎక్కువగా కృషి చేయాల్సి ఉంటుందని అన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న వారిలో ధోనీ (44)దే ఎక్కువ వయసు. ఐపీఎల్‌లో 100 మ్యాచ్‌లు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ ఉన్నాడు. ధోనీ నాయకత్వంలో చెన్నై చివరిసారిగా 2023లో ఛాంపియన్‌గా నిలిచింది. ధోనీ కెప్టెన్సీలో సీఎస్‌కే 136 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 97 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లలో ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడాడు. 38.30 సగటుతో 5439 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 47 స్టంపింగ్‌లు, 154 క్యాచ్‌లు తీసుకున్నాడు.

# టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ వేదిక ఖరారు!

భారత్ వేదికగా వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో జరగనున్న పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ వేదిక ఖరారైనట్లు తెలుస్తోంది. దేశంలోనే అతిపెద్ద గ్రౌండ్ అయిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఫైనల్ వేదికగా ఖరారు చేసినట్లు సమాచారం. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ముగిసిన నేపథ్యంలో టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్‌పై ఐసీసీ కసరత్తులు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆతిథ్య దేశం అయిన భారత్ వేదికల ఎంపికపై కార్యచరణను మొదలుపెట్టింది. ఫైనల్‌తో సహా లీగ్ మ్యాచ్‌లకు సంబంధించిన వేదికల వివరాలతో కూడిన డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఐసీసీకి బీసీసీఐ సమర్పించాల్సి ఉంటుంది. ఈ డ్రాఫ్ట్ షెడ్యూల్‌పై సభ్యదేశాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఐసీసీ మార్పులు చేర్పులు చేస్తుంది. ఆ తర్వాతే షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటిస్తారు. తాజా నివేదికల ప్రకారం ఫిబ్రవరి 6 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ 2026 జరగనున్నట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి అహ్మదాబాద్, కోల్‌కతా, చెన్నై, ముంబై నగరాలను షార్ట్‌లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో వేదికగా 6 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇరు దేశాల క్రికెట్ బోర్డుల పరస్పర అంగీకారం కారణంగా పాకిస్థాన్ మ్యాచ్‌లు శ్రీలంక వేదికగా జరగనున్నాయి. శ్రీలంకలోని కొలంబో, పల్లెకెలె, గాలే వేదికగా టీ20



ప్రపంచకప్ 2026 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే తుది పోరుకు కొలంబో ఆతిథ్యం ఇవ్వనుంది. అహ్మదాబాద్‌లో ఫైనల్ అంటే భారత అభిమానులు జంకుతున్నారు. గతంలో ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023లో భారత్ ఓడింది. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఫైనల్లో ఆసీస్ చేతిలో మాత్రం ఓటమిపాలైంది. ఈ క్రమంలోనే ఫైనల్‌ను అచ్చొచ్చిన ముంబై వేదికగా నిర్వహించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ టోర్నీలో మొత్తం 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి. గ్రూప్ స్టేజ్‌లో ఐదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్‌లు చేయనున్నారు. రౌండ్ రాబిన్ పద్దతిన ప్రతీ జట్టు తమ గ్రూప్‌లోని మిగిలిన జట్లతో తలపడుతుంది. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజిస్తారు. రౌండ్ రాబిన్ పద్దతిలో ప్రతీ జట్టు తమ ప్రత్యర్థితో తలపడుతుంది. రెండు గ్రూప్స్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీఫైనల్లో గెలిచిన జట్లు ఫైనల్ చేరుతాయి. టీ20 ప్రపంచకప్ వేదికలకు సంబంధించిన షార్ట్ లిస్ట్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన మైదానాలు లేవు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంతో పాటు వైజాగ్‌లోని ఏసీ-వీడీసీఏ క్రికెట్ స్టేడియాలను ఎంపిక చేయలేదు. దాంతో తెలుగు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు మైదానాలకు మ్యాచ్‌లు కేటాయించాలని కోరుతున్నారు.



## బాక్సాఫీస్ వార్ అన్నది మీడియా సృష్టి

### ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్

బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

## తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కుంభమేళా మోనాలిసా

సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది. ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.



## అక్కడ కూడా ఇక్కడ లాగే అందలం!

ఢిల్లీ బ్యూటీ రాశీఖన్నా ప్రయాణం టాలీవుడ్, కోలీవుడ్ లో ఎలా సాగిందో చెప్పాల్సిన పనిలేదు. రాశీఖన్నాకి వచ్చినన్నీ అవకాశాలు మరే నటికి రాలేదు. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు రెండు భాషల్లోనూ అవకాశాలు అందుకుంది. మీడియం హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అయింది. కానీ ఫలితాలు మాత్రం కను చూపుఎ మేర ఎక్కడా కనిపించవు. అవకాశాలు అందుకున్నంత వేగంగా అమ్మడి ఖాతాలో విజయాలైతే నమోదు కాలేదు. ఈ విషయంలో రాశీఖన్నా ఎంతో లక్కీ. సాధారణంగా విజయాలు ఉంటే తప్ప అవకాశాలు రావు . కానీ రాశీకి విజయాలులేకపోయినా అవకాశాలు వచ్చాయి. టాలీవుడ్ లో వచ్చినంత కాలం అలాగే ఛాన్సులొచ్చాయి. ఇదే సన్నివేశాన్ని కోలీవుడ్ లో కూడా చూపించింది. ఇలా ఇన్ని అవకాశాలు ఎలా సాధ్యమంటే? ప్రతిభతో దక్కించుకుందా? అంటే అమ్మడు గొప్ప పెర్ఫార్మర్ కూడా కాదు. ఎలాంటి పాత్ర అయినా ఒకేలా నటిస్తుందనే విమర్శ తొలి నుంచి ఉంది. అన్ని సినిమాల్లో నటించిన అనుభవం ఉన్నా? పాత్రలో ఎలాంటి వైవిధ్యత చూపించని ప్రదర్శన ఇస్తుంది. అయినా అవకాశాలు అందుకుందంటే ? కారణం లక్ అనే చెప్పాలి. అయితే ఇదంతా రెండు..మూడేళ్ల క్రితం నాటి కథ. ప్రస్తుతం తెలుగు, తమిళ్ లో అమ్మడికి పెద్దగా అవకాశాలు రాలేదు. దీంతో ఈ గ్యాప్ లో బాలీవుడ్ లోనే ఎక్కువ సినిమాలు చేస్తోంది. అయితే అక్కడ కూడా ఇక్కడ లాగే అమ్మడిని అందలం ఎక్కిస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో ఓ రెండు..మూడు సినిమాలు చేస్తోంది. 120 'బహదూర్ ' , –తాల్కన్ మెయిన్ ఏక్–, – బ్రిడ్జి– చిత్రాల్లో నటిస్తోంది. ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలివి. అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ కానున్నాయి.



## ఎస్ఎస్ఎంబి 29 మూవీపై వీడిన ఉత్కంఠ

15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి

ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.



## ముదిరిన మంగళసూత్రం వివాదం

### గాయని చిన్మయిపై అసభ్య ట్రోల్స్

### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు ఫిర్యాదు

ప్రముఖ సినీ గాయని చిన్మయి శ్రీపాద మరోసారి సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడింది. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆమె హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లింది. చిన్మయి చేసిన ఫిర్యాదు ప్రకారం సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చాటింగ్ ద్వారా తనను ఉద్దేశిస్తూ రాయడానికి వీలు లేని అసభ్య పదాలతో వేధిస్తున్నారు. తాను సాధారణంగా ట్రోలింగ్‌ను పట్టించుకోనప్పటికీ, ఈసారి ట్రోలర్స్ తన పిల్లలను కూడా ట్రోలింగ్‌లోకి లాగి, వారు చనిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ముఖ్యంగా, 'మంగళసూత్రం' ధరించడం గురించి తన భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై ఒక యువకుడు అసభ్యంగా ట్రోల్ చేయడాన్ని చిన్మయి పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే చిన్మయి ఫిర్యాదుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు హైదారాబాద్ పోలీసులను ఆదేశించాడు. సింగర్ చిన్మయి భర్త, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో 'మంగళసూత్రం' గురించి మాట్లాడుతూ, 'మంగళసూత్రం ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా తన భార్య చిన్మయి నిర్ణయం అని. ఆ విషయంలో ఆమెను తాను బలవంతం చేయను అని వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. కొందరూ వ్యాఖ్యలపై రాహుల్‌కి మద్దతునిస్తుండగా.. మరికొందరూ.. హిందు ధర్మాన్ని కించపరుస్తున్నారంటూ చిన్మయి–రాహుల్ దంపతులను టాగట్ చేసి విమర్శించడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంలో చివరకు పిల్లల వరకు వెళ్లి ట్రోల్ చేయడంతో చిన్మయి పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463